వాహనం కొనేముందే జాగ్రత్తలు తీసుకోండి

- హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్‌నే బిగించుకోవాలి
- కూకట్‌పల్లి ఎంవీఐ లావేటి శ్రీనుబాబు

ఇంటర్వ్యూ



వాహనం కొనేటప్పుడు, అమ్మేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే మానసికంగానే కాకుండా ఆర్థికంగా కూడా నష్టపోతారు. ప్రత్యక్షంగా చేయని తప్పునకు కూడా శిక్ష అనుభవిస్తారు. తెలియక చేసినా తప్పే అవుతుంది. రవాణా కార్యాలయానికి వచ్చే ముందు వాహనం ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆధార్, పాన్ కార్డుతో పాటు డీడీ తీసుకొస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని కూకట్‌పల్లి ఎంవీఐ లావేటి శ్రీనుబాబు చెబుతున్నారు. మంగళవారం ఆయన 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి)

వాహనాలకు హెచ్‌ఎస్‌ఆర్‌పీనే బిగించుకోవాలా?

వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్ (హెచ్‌ఎస్‌ఆర్‌పీ)ను బిగించుకోవడం తప్పని సరి చేశాం. నకిలీ, దొంగతనాల సమయంలో వాహనాల గుర్తింపునకు ఎంతో ఉపయోగ పడుతుంది. మా వద్ద బిగించుకోకుండా బయట స్టైల్‌గా దొరికే వాటిని పెట్టుకుంటే వాహనం అమ్మాలన్నా, ట్రాన్స్‌ఫర్ చేయాలన్నా, హైపోథికేషన్ క్యాన్సిల్ చేయాలన్నా సాధ్యం కాదు. ఒకసారి కొత్తగా మా దగ్గర బిగించుకున్న తర్వాత ఆ ఫొటోలు అప్‌లోడ్ చేస్తారు. తర్వాత నంబ ర్ ప్లేట్ విరిగిపోయినా, ఇతరత్రా కారణాల వల్ల బయట కూడా బి గించుకోవచ్చు. కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహన దారులు మాత్రం ఆర్టీఏ కార్యాలయాల్లోనే హెచ్‌ఎస్‌ఆర్‌పీ బిగించుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవు.

వాహనం అమ్మడం, కొనడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు?

వాహనం అమ్మేటప్పుడు డబ్బులు తీసుకొని అన్నీ పత్రాలు ఇవ్వడమే కాదు.. ఆ వ్యక్తి పేరుపైకి మారే వరకు మనదే బాధ్యత. లేదంటే ఏదేని ప్రమాదంలో వాహన చిక్కినా ఎవరి పేరుమీద వాహనం ఉంటుందో వారిని బాధ్యులను చేస్తారు. కొత్త వాహనం కొనేటప్పుడు అప్పటికే మన పేరుమీద ఏమైనా వాహనం ఉందా ? అనేది చెక్ చేసుకోవాలి. రెండో వాహనం రిజిస్ట్రేషన్ అవుతుంటే లైఫ్ ట్యాక్స్ అదనంగా 2శాతం చెల్లించాలి. టూ వీలర్‌కు అయితే వందల్లో.. ఫోర్ వీలర్‌కు వేలల్లో ఉంటుంది. ఇది ఆయా షోరూమ్స్‌లో వాహనం అమ్మే ఎగ్జిక్యూటివ్‌కు ముందే తెలుస్తుంది. వారి టార్గెట్ రేస్‌లో మీరు చిక్కుకొని వెంటనే టీఆర్ జనరేట్ చేస్తే అదనపు ట్యాక్స్ చెల్లించాలి.

రిజిస్ట్రేషన్ గడువు ముగిసినా? కాలం చెల్లినా పరిస్థితి ఏంటి?

వ్యక్తిగత వాహనాలు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత 15 సంవత్సరా లు గడిస్తే మరొక సారి ఐదేళ్ల పాటు రెన్యూవల్ చేస్తున్నాం. అందుకోసం గ్రీన్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. మా కార్యాలయానికి తుక్కు కోసం వారానికి 6నుంచి 10వాహనాలు వస్తున్నాయి. మేము చెక్‌చేసి స్క్రాప్‌కింద లెక్కకట్టి ప్రభుత్వ నిబంధనల మేరకు వాహన దారుడికి ఇస్తాం. అదే సమయంలో ఎన్‌వోసీ ఇస్తాం. ఇక అతను లేదా ఆమె పేరు మీద వాహనం చూపించదు. ఇళ్లలో, గోదాముల్లో సంవత్సరాల కొద్ది అట్టి పెట్టుకునే బదులు మా వద్దకు తీసుకొస్తే ఎంతో కొంత ఆదాయంతో పాటు కొత్త వాహనం కొనుగోలు సమయంలో లైఫ్ ట్యాక్స్ సమస్య ఉండదు. వాడుకలో లేని, పనికిరావు, రిజిస్ట్రేషన్ కావు అనే వాహనాలుంటే తమను సంప్రదించొచ్చు.

రిఫండ్ లైఫ్ ట్యాక్స్ పరిస్థితి ఏంటి?

ఒక రాష్ట్రంలో వాహనం కొనుగోలు చేసి వేరే రాష్ట్రంలో ఉండే వారికి అమ్మితే ఆ సమయంలో రిఫండ్ లైఫ్ ట్యాక్స్ క్లైం చేసుకోవచ్చు. ఇది పెద్ద ప్రాసెస్ అనుకుంటారో ఏమో తెలియదు కానీ ఆయా రాష్ట్రంలో అడ్రస్ ప్రూఫ్‌తో వాహనం కొనుగోలు చేస్తే మంచిదే.. కానీ ఏ రాష్ట్రంలో వాహనం ఉంటే అదే రాష్ట్రంలోని అడ్రస్‌తో వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల పక్క రాష్ట్రంలో 30రోజులకు మించి ఉండరాదు. ఏదైని పరిస్థితిలో అక్కడ ఉండాల్సి వస్తే తప్పని సరిగా సమీప ఆర్టీఏ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలి. లేదంటే వాహనం సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేసే అవకాశం ఉంటుంది. మా కార్యాలయం నుంచి నెలకు ఒకటి, రెండు వాహనాలకు రిఫండ్ లైఫ్ ట్యాక్స్ వాపసు తీసుకుంటున్నారు.

ఆర్టీఏ కార్యాలయానికి వచ్చే వారికి మీ సూచనలేంటి ?

లెర్నింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్, ఎన్‌వోసీ, హైపోథికేషన్ క్లియరెన్స్, వాహనం బదిలీ కోసం వస్తుంటారు. పాన్, ఆధార్ కార్డు, ఇన్సూరెన్స్ కాపీ, పాత ఆర్‌సీ, స్లాట్ బుకింగ్ కాపీ లేకుండా మా దగ్గరకొస్తున్నారు. మేం చెబితే హడావిడిగా వెళ్లి జిరాక్స్ లేదా ప్రింట్ అవుట్ కోసం సమయం అంతా వృథా చేసుకుంటున్నారు. ఇయర్ ఎండ్ సేల్, పండుగల ఆఫర్లు, డెమోకు ఉంచిన వాహనాలు ఎక్స్ షోరూం కంటే తక్కువ ధరకే కొంటున్నా.. లైఫ్ ట్యాక్స్ రిజిస్ట్రేషన్ ఫీజు మాత్రం ఎక్స్ షోరూం ధరకే డీడీ తీసుకోవాలి. టీఆర్ నంబర్ ఎంటర్ చేయగానే సదరు వ్యక్తిపై అప్పటికే ఒక వాహనం ఉన్నట్టు చూపిస్తుంది. అప్పుడు మళ్లీ డిఫరెన్స్ ఎమౌంట్ బ్యాంక్‌లో డీడీ తీసుకొచ్చి మాకు ఇచ్చిన తర్వాతు రిజిస్ట్రేషన్ అవుతుంది.

నేడు సంతకాల సేకరణ

హైదరాబాద్ సిటీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): డా.బి.ఆర్ అంబేడ్కర్ సార్వత్రి విశ్వవిద్యాలయంలో పది ఎకరాల స్థలాన్ని జవహర్‌లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి(జెఎన్ఎఎఫ్ఏయూ) కేటాయించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం నుంచి వర్సిటీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు వర్సిటీ జేఏసీ ప్రకటించింది. మంగళవారం ప్రభుత్వ లేఖను వ్యతిరేకిస్తూ ఉద్యోగులు 61వ రోజు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కొనసాగించారు. కార్యక్రమంలో పాల్గొన్న జేఏసీ చైర్‌పర్సన్ ప్రొ.పల్లవీ కాబడే, కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా.పి.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం లేఖను వెనక్కు తీసుకునే వరకు నిరసనలు కొనసాగిస్తామన్నారు. కార్యమంలో జేఏసీ నేతలు డా.ఎల్వీకేరెడ్డి, డా.బానోత్ ధర్మ, కాంతం ప్రేమ్ కుమార్, డా.రాఘవేంద్ర, డా.రజిత, డా.అవినాష్, డా.కిషోర్, అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

'దివ్యాంగుల పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి'

హైదరాబాద్ సిటీ, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి నిర్వహించే ఆశ్రమాలు, పాఠశాలలు, వివిధ సంస్థలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమాధికారి రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఆశ్రమాలు, సంస్థలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దివ్యాంగుల సంక్షేమ చట్టం-2016 ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం నవంబర్ 25లోపు జిల్లాలోని దివ్యాంగుల, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నవంబర్ 25లోపు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోని సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివరాలకు సెల్: 9640452773, టోల్ ఫ్రీ నంబర్ 155326లో సంప్రందించాలన్నారు.

తీగలతో ప్రమాదం

- విద్యుత్, ఇతర స్తంభాలకు బండిళ్ల కొద్దీ కేబుళ్లు
- తెగి రోడ్డుమీద వేలాడుతుండడంతో ప్రమాదం
- ద్విచక్ర వాహనదారుల పట్ల యమపాశాలు
- వ్యాపార పోటీతో ఇతర సంస్థల కేబుళ్లను తెంచుతున్న వైనం
- సీసీటీవీ నిఘా వ్యవస్థకు ఆటంకం
- పట్టించుకోని అధికారులు

నేటి తరానికి ఇంటర్నెట్, కేబుల్ టీవీలు నిత్యావసరాలుగా మరాయి. వాటికనుగుణంగా సిటీలో అన్నిప్రాంతాల్లో కేబుల్ టీవీ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ వినియోగదారులను పెంచుకునేందుకు, వ్యాపారం విస్తరింపజేసేందుకు చేస్తున్న ప్రయత్నంలో కేబుళ్లను ఎడాపెడా లాగేస్తున్నారు.



ఎస్వీఎస్ కాలనీలోని కూడలిలో స్తంభాలకు కట్టిన కేబుళ్లు



గాయత్రినగర్‌లో ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్ల

అల్లాపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలలో స్తంభాలకు, ఓ ఇంటి మీద నుంచి మరో ఇంటిమీదకు వేలాడుతున్న కేబుల్ వైర్లు ప్రమాదకరంగా మారాయి. ఇటీవల వర్షాల దృశ్యా విద్యుత్ సిబ్బంది చెట్ల కొమ్మలను తొలగించారు. అవి విరిగి కేబుళ్లపై పడడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. కొన్ని చోట్లయితే బండిళ్ల కొద్ది కేబుల్‌ను స్తంభాలకు, చెట్ల కొమ్మలకు కట్టి వదిలేయడంతో అది వేలాడి ద్విచక్ర వాహనదారుల పట్ల యమపాశమవుతోంది. వైర్లు వేలాడినప్పుడు సరిగా కనిపించకపోవడంతో వాహనదారులు అదుపుతప్పి కిందపడి తీవ్ర ప్రమాదాలకు గురవు తున్నారు. కొంతమంది స్వల్ప గాయాలతో బయటపడుతున్నారు.

విద్యుత్ స్తంభాలకు కేబుళ్లు

కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ కేబుళ్ల కోసం ప్రత్యేక స్తంభాలను ఏర్పాటు చేసుకోవాలన్న నిబంధనలను పాటించకుండా విద్యుత్ స్తంభాలకే వేలాడ దీస్తున్నారు. దీంతో జీహెచ్‌ఎంసీ, విద్యుత్ శాఖల అధికారులకు సవాల్‌గా మారింది. విద్యుత్ శాఖ, జీహెచ్‌ఎంసీల అనుమతులతోనే ఇవి వేస్తున్నారా.. అని 'ఆంధ్రజ్యోతి' తెలుసుకోవడానికి ప్రయత్నించగా ఇరు శాఖల అధికారులు నీళ్ళు నములుతున్నారు.



మూడు స్తంభాలను పెనవేసుకున్న కేబుళ్లు

అడ్డుగా కేబుళ్లు

పలు ప్రాంతాల్లో స్తంభాలకు కేబుల్ బండిల్స్ వేలాడు తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అంతరాయం ఫిర్యాదు లు వచ్చినప్పుడు లేదా ఇతర కారణాలతో విద్యుత్ స్తంభాలను ఎక్కాలంటే కేబుళ్ళు అడ్డుగా వస్తుండడంతో ఇబ్బంది పడుతున్నామని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేబుళ్ళ నిర్వహణలో నిబంధనలు పాటించని వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి



కేబుల్ వైర్లు ప్రమాదరకంగా పరిణమిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు సానుభూతి తెలుపుతున్నారే తప్పా, అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు కేబుళ్ళ విషయంలో కఠినంగా వ్యవహరించి నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి. నియంత్రణ విధానం ఉండాలి.

- నాగుల సత్యం, రామారావు నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

సీసీ టీవీ కేబుళ్లనూ కత్తిరిస్తున్నారు



ఇంటర్నెట్, కేబుల్ టీవీ సేవలందించే వారు తమ మధ్యన పోటీ నెలకొల్పుకొని ఒకొరి కేబుళ్ళను ఇంకొకరు కట్ చేస్తున్నారు. కాలనీ నిఘా కోసం లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన సీసీ టీవీల కేబుళ్ళను కూడా కత్తిరిస్తున్నారు. కేబుల్ ఆపరేటర్‌లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ కేబుళ్లకు కలర్ కోడ్ పాటిస్తే ఇతరుల కేబుళ్లను పొరపాటున కూడా కట్ చేయాల్సిన పరిస్థితి రాదు.

- రోణంకి జగన్నాథం, అధ్యక్షుడు ఎస్వీఎస్ కాలనీ సంక్షేమ సంఘం

వైర్ లెస్ యుగంలోనూ కేబుళ్లా?

వైర్లెస్ సంకేతాల ద్వారా చంద్రుణ్ణి చేరిన చంద్రయాన్ ఆర్బిటర్‌తో సమాచారం పొందుతున్న ఈ తరంలో ఇంకా కేబుళ్ళ వాడకంపై కొందరు ప్రజలు పెదవి విరుస్తున్నారు. వైమాక్స్, 4జీ టెక్నాలజీతో కేబుల్ రహిత హైదరాబాద్‌ను చూడాలనుకుంటున్నామని మైండ్‌స్పేస్ ఐటీ పార్క్‌లోని టెక్నోక్రాట్స్ అభిప్రాయపడుతున్నారు. నిజంగా కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు ఈ విషయంపై దృష్టి సారిస్తే తమ వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూనే, నిర్వహణాది ఖర్చులను అదుపుచేసుకోవచ్చు.

ఎమ్మెల్యే గాంధీ రాజీనామా చేసి గెలవాలి

- ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు
- కేసీఆర్‌ను తిట్టిన వారెవరూ బాగుపడలేదు: ఎమ్మెల్యే కృష్ణారావు



సమావేశంలో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న నాయకులు

హైదర్‌నగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేరుపెట్టుకున్న గాడ్సే అని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన గాంధీ దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ తరుపున పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రవల్లి సతీష్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా శంబిపూర్ రాజు మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు సంవత్సరికం జరుపుకొంటున్నారని ఎద్దేవ చేశారు. ఏం సాధించారని, ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని సంవత్సర వేడుకలు జరుపుకొంటున్నారని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి మంచి రోజులు వస్తాయని ఎమ్మెల్సీ అన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... రాజకీయ ప్రస్థానం ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ల నుంచి మొదలైందని, కౌన్సిలర్‌గా గెలుపొంది కూకట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందని, దానికి నిదర్శనం హైదరాబాద్‌లో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. చరిత్రలో కేసీఆర్‌ను తిట్టిన వారు ఎవరు కూడా బాగుపడలేదన్నారు. నాయకులు మారారే తప్ప... కార్యకర్తలందరూ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రోజారంగారావు, జూపల్లి సత్యనారాయణ, కె.జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, రాములుగౌడ్, రాజు, సమాద్, ఖాజా, జగదీష్, సాయిగౌడ్, మనీష్‌గౌడ్, మహేష్, నాగేశ్వరరావు, భద్రయ్య, శంకర్, లక్ష్మణ్, అడ్వకేట్ శ్రీనివాస్, రామస్వామి పాల్గొన్నారు.

ఖోఖో పోటీల విజేతలకు అభినందనలు



ఖో-ఖో జట్టు సభ్యురాలు వినీతను అభినందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

హైదర్‌నగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం నుంచి దేశ ఖోఖో జట్టుకు ఎంపికైన పలు పోటీల్లో విజేతగా నిలిచిన ఇండియా ఖోఖో జట్టు సభ్యురాలు వినీతను మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు. బాలానగర్ డివిజన్ సాయినగర్‌కు చెందిన గోపాల్‌నాయక్ కుమార్తె వినీత ఖోఖో జట్టుకు ఎంపికై పోటీల్లో తెలంగాణ జట్టు తరుపున గోల్డ్ మెడల్ గెలుపొందింది. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వినీత దేశ జట్టుకు ఎంపికై పోటీల్లో ప్రథమ బహుమతి గెలిచిన జట్టులో ఉండడం గర్వంగా ఉందన్నారు. త్వరలో ప్రపంచ వ్యాప్తంగా థాయిలాండ్‌లో జరుగనున్న పోటీలకు ఎంపికైన వినీతకు ఆర్థికంగా అండగా ఉంటామని తెలిపారు. రానున్న రోజుల్లో వినీత మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్ సతీష్‌గౌడ్, వినీత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్‌బీఐ క్విజ్ పోటీల్లో జేఎన్‌టీయూ సత్తా

- సెకండ్ రన్నరప్‌గా నిలిచిన మేనేజ్‌మెంట్ కాలేజీ విద్యార్థులు



విజేతలుగా నిలిచిన విద్యార్థులతో ఇన్‌చార్జి వీసీ వెంకటేశం, ఆర్‌బీఐ అధికారులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్విజ్‌పోటీల్లో జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు సత్తా చాటారు. వర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అనలిటిక్స్ (బీబీఏ) మొదటి బ్యాచ్ విద్యార్థులు రాహుల్, అనుశ్రీ.. ఆర్‌బీఐ క్విజ్ పోటీల్లో పాల్గొని 2వ రన్నరప్‌గా నిలిచి నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ క్విజ్ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 9వేల జట్లు పాల్గొనగా, ఫైనల్ పోటీలకు 90 జట్లు ఎంపికయ్యాయి. చివరి రౌండ్‌లో 9 జట్లు బరిలో నిలవగా, తమ విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలవడం సంతోషంగా ఉందని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ సింధు పేర్కొన్నారు. విజేతలుగా నిలిచిన రాహుల్, అనుశ్రీకి ప్రిన్సిపాల్‌తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో గెలుపొందాలని ఆకాంక్షించారు.

ద్విచక్ర వాహనాల వేలం



వేలంలో ఉంచిన ద్విచక్రవాహనాల వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

బాలానగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గంజాయి, మత్తు పదార్థాల రవాణా లాంటి పలు ఎక్సైజ్ కేసుల్లో పట్టు బడిన 13 ద్విచక్రవాహనాలను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం వేలం వేశారు. బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో డిస్ట్రిక్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఫయాజొద్దీన్ పర్యవేక్షణలో 13వాహనాలకు వేలం నిర్వహించారు. ఈ వేలంలో 7 వాహనాలకు అభ్యర్థులు అధికారులు సూచించన విధంగా నగదు, జీఎస్టీ చెల్లించి వాహనాలను దక్కించుకున్నారు. ఇంకా 6వాహనాలు మిగిలాయి. 7 వాహనాల కోసం రూ.1.18.500 ధరావత్‌ను నిర్ణయించగా జీఎస్టీతో కలిపి రూ. 1.50.450 వచ్చినట్టు బాలానగర్ ఎక్సైజ్ సీఐ డి. వేణుకుమార్ తెలిపారు. మిగిలిన 6 వాహనాలను మరో సారి వేలం వేస్తామని, వేలం ఎప్పుడు, ఎక్కడ ఉంటుందనే వివరాలు త్వరలో వెల్లడిస్తామని సీఐ స్పష్టం చేశారు. కార్యక్రమంలో బాలానగర్ ఎక్సైజ్ ఎస్సైలే. సిబ్బంది పాల్గొన్నారు.


పోలీస్ కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యశిబిరం



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న పోలీస్ అధికారులు

హైదర్‌నగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసులు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమని బాలానగర్ జోన్ డీసీపీ సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి వివేకానందనగర్ రిక్రియేషన్‌క్లబ్‌లో గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కేన్సర్ స్క్రీనింగ్, వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల కేన్సర్ చాలా ప్రాణాంతకంగా పరిణమించిందని, దానిని ముందస్తుగా గుర్తించి చికిత్స తీసుకుంటే ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ శిబిరంలో పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు అన్ని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, కూకట్‌పల్లి ఏసీపీ కె.శ్రీనివాసరావు, బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ కొత్తపల్లి ముత్తు, కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రామారావునగర్‌లో..



రామారావునగర్ కమ్యూనిటీ హాల్ వద్ద వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

అల్లాపూర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): రామారావునగర్‌లోని కమ్యూనిటీ హాల్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పలువురికి బీపీ, డయాబెటీస్ టెస్టులతో పాటు కొలెస్ట్రాల్, దంత సంబంధిత పరీక్షలు చేశారు. ఆరోగ్యం పట్ల అవగాహన ఉండాలని రామారావునగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగుల సత్యం సూచించారు. ఉచిత వైద్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరం నిర్వహించిన అపోలో సిబ్బందికి, వినియోగించుకున్నవారికి ఆయన అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఓల్డుబోయినపల్లి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): న్యూ బోయినపల్లి 33/11కేవీ సబ్‌స్టేషన్ ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా రెండు ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బోయినపల్లి డీఈ గోపాల్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆనంద్‌నగర్, అమర్‌జ్యోతి కాలనీ, భావన కాలనీ, సెంటర్ పాయింట్, పద్మజానగర్, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్, గణేష్ టెంపుల్, ఎస్‌వీఆర్ హోమ్స్‌లో బుధవారం ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు, చింతారెడ్డి కాలనీ, జయానగర్, సాయిబాబటెంపుల్, జేపీ అపార్టుమెంట్లు, ఎస్‌డీఎం అపార్టుమెంట్లలో ఉదయం 10నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ ఉండదన్నారు.

ప్రహరీ నిర్మించండి



జడ్సీ అపూర్వచౌహాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): చరబండ రాజునగర్ శ్మశానవాటికకు ప్రహరీ ఏర్పాటు చేయాలిని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు వివరించారు. సోమవారం కల్యాణ్‌నగర్‌లోని శ్మశాన వాటికకు ప్రహరీ లేకపోవడంతో ఓ ఇంట్లోకి పాము రావడంతో ఇంటి సభ్యు లు భయాందోళనకు గురయ్యారని జడ్సీకి విన్నవించారు. సాయినగర్ బాప్టిస్ట్ చర్చి పక్కన నాలా ఉందని నాలా నీరు చర్చిలోకి, స్థానికంగా ఇళ్లల్లోకి వచ్చి చేరుతోందని, దీంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని విన్నవించారు. వెంటనే రెండు ప్రాంతాల్లో ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని జడ్సీకి వినతిపత్రం అందజేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన



పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): రాజీవ్‌గాంధీ నగర్‌లో పోలీస్ స్టేషన్ సమీపంలో రూ. 75లక్షలతో అభివృద్ధి చేస్తున్న పార్కు, ఓపెన్ గార్డెన్ పనులను కార్పొరేటర్ సబీహ బేగం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ... పార్కు అందుబాటులోకి వచ్చాక మార్నింగ్ వాకర్స్‌కు, చిన్నారులకు ఉపయోగకరంగా ఉంటుందని, ఓపెన్ గార్డెన్‌లో చిన్నపాటి శుభకార్యాలకు వినియోగించుకునేలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఆమె సూచించారు.

ఇందిరాగాంధీకి నివాళి



ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని కేపీహెచ్‌బీ నెక్సస్‌మాల్ ముందున్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీమంత్రి సర్వే సత్యనారాయణ, బండి రమేష్, శేరి సతీష్‌రెడ్డి తదితరులు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి)



హస్మత్‌పేట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం వద్ద సీనియర్ నాయకుడు దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, నాయకులు

- ఓల్డుబోయినపల్లి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి)



హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

విద్యుత్ సబ్‌స్టేషన్లకు స్థలం కేటాయించాలి

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల కోసం స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్‌ను కోరారు. మంగళవారం ఆయన హెచ్ఎండీఏ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి నియోజకవర్గంలోని సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మయూరినగర్, నల్లగండ్ల హుడా కాలనీలో ప్రజా సౌకర్యార్థం కేటాయించిన స్థలంలో సబ్‌స్టేషన్ల నిర్మాణం కోసం ఎకరం స్థలం కేటాయించేలా అనుమతి ఇవ్వాలని కోరారు. హుడాకాలనీలో స్థలం కేటాయిస్తే సబ్‌స్టేషన్ల నిర్మాణానికి తోడ్పడుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు, పార్కు స్థలాలను కాపాడాలని కోరారు.



రోడ్డు సేఫ్టీపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు

రోడ్డు సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన

చందానగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): చందానగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో మంగళవారం రోడ్డు సేఫ్టీపై ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు రోడ్డు నిబంధనల గురించి వీడియో ద్వారా వివరించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిగే అనార్థాలను వివరించారు. విద్యార్థులు నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు నవీన్, మల్లీశ్వర్, మస్తాన్‌వలి, ప్రిన్సిపాల్ కరుణబిందు, డీన్ అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

ప్రభుత్వ భూములను కాపాడుతాం

● ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

రాయదుర్గం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఖాజాగూడలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ కోళ్ల ఫారాలను మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కోళ్ల ఫారాలు అన్యాక్రాంతం అవుతున్న విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి చర్చించి ప్రభుత్వ భూములను కాపాడుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రవీణ్, డీపీఓ ప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, స్థానికులు శ్రీనివాస్, జయవంత్, పురుషోత్తం, రాజేష్, వంశీ, కల్యాణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బైక్ దొంగల ముఠా అరెస్ట్

మూడు బైక్‌లు, విడి భాగాలు స్వాధీనం



బైక్ దొంగల అరెస్ట్‌ను చూపుతున్న ఏసీపీ రమేష్‌కుమార్, సీఐ రాంబాబు, డీఐ నదీమ్‌హుస్సేన్

రాంనగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పార్కింగ్ చేసిన బైక్‌లను దొంగిలిస్తున్న ఇద్దరిని, వాహనాల విడిభాగాలను కొనుగోలు చేసే వ్యాపారిని ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, ముషీరాబాద్ సీఐ రాంబాబు, డీఐ నదీమ్ హుస్సేన్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. భోలక్‌పూర్‌లో నివాసం ఉంటున్న మహ్మద్ షాబుద్దీన్, ఇర్ఫాన్, ఎం.డి. మోహిన్ హుస్సేన్‌లు కొంత కాలంగా ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నారు. చోరీ చేసిన బైక్‌లను పార్టులుగా విడదీసి సొమ్ము చేసుకుంటున్నారు. వీరి కదలికపై ముషీరాబాద్ క్రైమ్ పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో భోలక్‌పూర్‌లోని హోటల్ క్యాబా వద్ద దొంగిలించిన వాహనాల విడి భాగాలు విక్రయించేందుకు షాబుద్దీన్, ఇర్ఫాన్, మోహిన్ హుస్సేన్‌లు ప్రయత్నించగా పోలీసులు పట్టుకున్నారు. ఈ ప్రయత్నంలో మోహిన్ హుస్సేన్ తప్పించుకుని పారిపోయాడు. అయితే షాబుద్దీన్, ఇర్ఫాన్‌లతోపాటు కొనుగోలుదారుడు అన్వర్ హుస్సేన్‌లను అరెస్ట్ చేసి వారి నుంచి మూడు ద్విచక్రవాహనాలు విడిభాగాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు లక్ష రూపాయల విలువ ఉంటుందని పోలీసులు తెలిపారు. పారిపోయిన మోహిన్ హుస్సేన్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

హాస్టల్ నుంచి విద్యార్థిని అదృశ్యం



బడావత్ అఖిల

ఖైరతాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కళాశాలలోఉన్న హాస్టల్ నుంచి విద్యార్థిని అదృశ్యమైన సంఘటన ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ నెక్కొండకు చెందిన రేకుల తండాకు చెందిన బడావత్ అఖిల(21) సైఫాబాద్ హోంసైన్స్ కళాశాలలో బీఎస్సీ 3వ సంవత్సరం చదువుతూ కళాశాల హాస్టల్‌లో ఉంటోంది. ఈ నెల 17న మధ్యాహ్నం ఆరోగ్యం బాగాలేదు డాక్టర్ వద్దకు వెళ్లి వస్తానని హాస్టల్ వార్డెన్‌కు చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో వార్డెన్ తోటి విద్యార్థులతో పాటు ఇతరులను విచారించినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది. అఖిల తండ్రి బడావత్ నర్సింహ ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో లేదా తనను సంప్రదించాలని ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

జీడిమెట్ల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని ఓ వృద్ధుడు మృతి చెందాడు. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలోని మెట్లపైన మంగళవారం మధ్యాహ్నం 1గంట సమయంలో గుర్తుతెలియని వృద్ధుని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకందని పోషకాహారం

ప్రభుత్వ పాఠశాలల్లో నామమాత్రంగా మధ్యాహ్న భోజనం

గచ్చిబౌలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాన్ని అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆహారాన్ని అందిస్తోంది. తెల్లవారు జామున వండి, పూర్తిగా గట్టిపడిన, చల్లారిన వంటను అందిస్తున్నారని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. భోజనం ఒక్క రోజు కూడా సరిగ్గా ఉండడం లేదని, అన్నం ముద్దలుగా వస్తుందని, మసాలా అధికంగా వాడిన కూరలు అందిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ మెనూ ప్రకారం ఒక రోజు గుడ్డు, ఇతర రోజుల్లో పోషకాహారాలతో కూడిన పళ్లను అందించాలి. కానీ ఈ సంస్థ అందించడంలేదని వాపోతున్నారు. గతంలో మధ్యాహ్న భోజనాన్ని పొదుపు సంఘం కార్మికులు వేడిగా అందించేవారు. ప్రభుత్వ మెనూ ప్రకారం సరఫరా చేసేవారు. వంటలు కూడా రుచిగా ఉండేవి. తిరిగి వారికి అప్పగిస్తే బాగుంటుందని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అక్షయ పాత్ర సంస్థ వారు ఎక్కడో వండిన వంటలను తీసుకువచ్చి వడిస్తుండడంతో ఆహారం నాణ్యత లోపిస్తోంది. పర్యవేక్షణ లేకపోవడంతో సక్రమంగా జరగడం లేదని ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపారు. శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 13 వందల మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతిరోజు వెయ్యి నుంచి 11 వందల మంది భోజనాలు చేస్తున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు వారితో కలిసి భోజనం చేస్తున్నారు. లింగంపల్లి పాత గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మూడు వందల మంది, ప్రైమరీ పాఠశాలలో రెండు వందల మంది విద్యార్థులకు అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆహారాన్ని అందిస్తోంది. పాఠశాలల్లో ప్రత్యేక సదుపాయాలు లేకపోవడంలో విద్యార్థులు తరగతి గదుల్లోనే భోజనం చేస్తున్నారు. ప్రభుత్వం మెరుగైన భోజన శాలను ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.





మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న దృశ్యాలు

బిల్లులు సక్రమంగా రాలేదు



నేను శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిచాను. బిల్లులు సక్రమంగా రాకపోయినా అప్పులు చేసి మరి పిల్లలకు పౌష్టికాహారం అందిచాను. అధికారులు గత ఏడాది అక్షయ పాత్ర ఫౌండేషన్ భోజనాన్ని అందజేయాలని మమ్మల్ని నిలిపివేశారు. దీంతో తనతోటి కార్మికులతో కలిసి కోర్టుకు వెళ్లాం. కోర్టు అనుమతితో తిరిగి రెండు నెలలుగా పాఠశాల విద్యార్థులకు భోజనం సరఫరా చేస్తున్నాం. బిల్లులు సకాలంలో ఇస్తే బాగుంటుంది.

- శ్రీశైలం, మధ్యాహ్న భోజన కార్మికుడు

మెనూ ప్రకారం భోజనం అందించాలి



పాఠశాలలో 400 మంది విద్యార్థులము భోజనం చేస్తాం. ఒకోసారి అన్నం, మరోసారి కూర సరిపోదు. మెనూ ప్రకారం గుడ్డు, అరటి పండు ఇవ్వడం లేదు. ఒక్కోసారి భోజనం కూడా సరిగా ఉండటం లేదు.

- విజయ్, 10వ తరగతి విద్యార్థి

ఆరోపణలు వస్తున్నాయి



మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. అక్షయ పాత్ర ఫౌండేషన్ రాష్ట్ర వ్యాప్తంగా భోజనం సరఫరా చేస్తుంది. వారు ఎప్పుడో ఉదయం వండి బాక్సుల్లో పెట్టడంతో కొన్నిసార్లు అన్నం ముద్దవుతుంది. ఇలాంటివి జరగకుండా చూసుకోవాలి. విద్యార్థులకు చిరు ధాన్యాలతో తయారు చేసిన పౌష్టికాహారం అందిస్తే బాగుటుంది.

- తాడిబోయిన రామస్వామియాదవ్, సామాజిక కార్యకర్త

హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై దాడులు

అపరిశుభ్రంగా తిను బండారాలు.. పలు సెంటర్లకు నోటీసులు, జరిమానాలు

గచ్చిబౌలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అపరిశుభ్రత.. కల్తీ ఆహారాన్ని ప్రజలకు అందిస్తున్న పలు హోటళ్లపై శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. అపరిశుభ్రంగా ఉన్న వంట గదులు, పాడైన ఆహార పదార్థాలు, మూతలు లేకుండా నిల్వవుంచిన పదార్థాలను వినియోగదారులకు అందిస్తున్నట్లు గుర్తించారు. కొండాపూర్, లింగంపల్లి, నల్లగండ్ల హుడాకాలనీ, బావర్చి హోటల్, చిట్టిగాౖరెతో పాటు పలు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, గుల్‌మొహర్‌పార్కు, మసీద్‌బండలోని ఫుడ్ సెంటర్లను తనిఖీ చేశారు.

కల్తీ పదార్థాలు ఎక్కువ శాతం విక్రమిస్తున్నట్లు గుర్తించారు. అపరిశుభ్రంగా ఉన్న హోటళ్లకు నోటీసులు జారీ చేసి జరిమానా విధించినట్లు అసిస్టెంట్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. కొన్ని హోటళ్లలో ఎలాంటి లేబుల్స్ లేకుండా స్వీట్లు, ఐస్‌క్రీమ్‌లు విక్రయిస్తున్నారని వైద్యాధికారి తెలిపారు. నాలుగు హోటళ్ల, పది ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

కొన్ని హోటళ్ల యజమానులు ట్రేడ్‌లైసెన్స్, ఫుడ్‌సేఫ్టీ అధికారుల అనుమతి లేకుండా ఏళ్ల నుంచి వ్యాపారాలు చేస్తున్నట్లు గుర్తించి వారికి సైతం నోటీసులు జారీ చేశారు. తనిఖీల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.



నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న వైద్యాధికారి శ్రీకాంత్



మూతలు లేకుండా, గడువు తీరిన ఆహార పదార్థాలు

మహిళలు స్వశక్తితో అన్నిరంగాల్లోనూ రాణించాలి

అదనపు కలెక్టర్ పళని కదిరవన్



రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించిన అదనపు కలెక్టర్ పళని కదిరవన్

చిక్కడపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మహిళలు స్వశక్తితో అన్నిరంగాల్లోనూ రాణించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి పళని కదివరన్ అన్నారు. మంగళవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చిక్కడపల్లిలోని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయంలో మహిళా దినోత్సవం సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రిటైర్డ్ అయిన గ్రంథాలయ ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ ఉద్యోగులు పాఠకులకు మరిన్ని విలువైన గ్రంథాలయ సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి పొట్లూరు పద్మజ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ ఫణికుమార్, గ్రంథాలయ ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు, ఉద్యోగ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పాఠశాలలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

● దివ్యాంగుల సంక్షేమాధికారి రాజేందర్

హైదరాబాద్ సిటీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి నిర్వహించే ఆశ్రమాలు, పాఠశాలలు, వివిధ సంస్థలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమాధికారి రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఆశ్రమాలు, సంస్థలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దివ్యాంగుల సంక్షేమ చట్టం-2016 ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం నవంబర్ 25లోపు జిల్లాలోని దివ్యాంగుల, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నవంబర్ 25లోపు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోని సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్: 9640452773, టోల్ ఫ్రీ నంబర్ 155326లో సంప్రదించాలన్నారు.

7, 8 తేదీల్లో సీపీఎం మేడ్చల్ జిల్లా మహాసభలు

నిజాంపేట్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): సీపీఎం మేడ్చల్ జిల్లా 3వ మహాసభలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రగతినగర్‌లో డిసెంబర్ 7, 8వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి వెంకటరామయ్య, మేడ్చల్ జిల్లా, సీపీఎం కార్యదర్శి సత్యం తెలిపారు. మంగళవారం మేడ్చల్ జిల్లా సీపీఎం మహాసభలకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి మహాసభల కరపత్రాలను పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే గాంధీకి దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి

● మేడ్చల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు

● కేసీఆర్‌ను తిట్టిన వారెవరూ బాగుపడలేదు: ఎమ్మెల్యే కృష్ణారావు



సమావేశంలో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న నాయకులు

హైదర్‌నగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసి గెలవాలని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు సవాల్ విసిరారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ సీనియర్ నాయకుడు ఎర్రవల్లి సతీష్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా శంబీపూర్ రాజు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు సంవత్సరికం జరుపుకుంటున్నారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని వేడుకలు జరుపుకొంటున్నారని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి మంచి రోజులు వస్తాయని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అన్నారు. అనంతరం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రాజకీయ ప్రస్థానం ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ల నుంచి మొదలైందని, కౌన్సిలర్‌గా గెలుపొంది కూకట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందని, దానికి నిదర్శనం అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. కేసీఆర్‌ను తిట్టిన వారు ఎవరు కూడా బాగుపడలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో శేరిలింగంపల్లి నాయకులు చేరారు తప్ప కార్యకర్తలందరూ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో కార్పొరేటర్లు రోజారంగారావు, జూపల్లి సత్యనారాయణ, కె.జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, రాములుగౌడ్, కర్ణాటక రాజు, సమద్, ఖాజా, జగదీష్, సాయిగౌడ్, మనీష్‌గౌడ్, మహేష్, నాగేశ్వరరావు, మాచర్ల భద్రయ్య, శ్రీను, శంకర్, లక్ష్మణ్, అడ్వకేట్ శ్రీనివాస్, రామస్వామి, పాండు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



ఎల్లమ్మబండలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకులు



ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

హైదర్‌నగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని వివేకానందనగర్ డివిజన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు బాషిపాక యాదగిరి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నాగమణి, రాఘవులు, పరుశురాములు, కుమార్‌యాదవ్, షేక్ హయత్, మల్లేశ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

● ఇందిరాగాంధీ జయంతిని మంగళవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆమె విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు, మహిళ అధ్యక్షురాలు ఉయ్యూరు శ్రీదేవి నాయకులతో కలిసి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడారు.

మహిళా సాధికారిత కోసం ఇందిరాగాంధీ కృషి

మియాపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారిత కోసం కృషి చేసిన నాయకురాలు మన భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని మాదాపూర్ శిల్పారామం వద్ద ఉన్న ఆమె విగ్రహానికి ఎంబీసీ చైర్మన్ జైపాల్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, జైపాల్, తదితరులు

వాహనం కొనేముందే జాగ్రత్తలు తీసుకోండి

- హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లనే బిగించుకోవాలి
- కూకట్‌పల్లి ఎంవీఐ లావేటి శ్రీనుబాబు



వాహనం కొనేటప్పుడు, అమ్మేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే మానసికంగానే కాకుండా ఆర్థికంగా కూడా నష్టపోతారు. ప్రత్యక్షంగా చేయని తప్పునకు కూడా శిక్ష అనుభవిస్తారు. తెలియక చేసినా తప్పే అవుతుంది. రవాణా కార్యాలయానికి వచ్చే ముందు వాహనం ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆధార్, పాన్ కార్డుతో పాటు డీడీ తీసుకొస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని కూకట్‌పల్లి ఎంవీఐ లావేటి శ్రీనుబాబు చెబుతున్నారు. మంగళవారం ఆయన 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి)

వాహనాలకు హెచ్‌ఎస్‌ఆర్‌పీనే బిగించుకోవాలా?

వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్ (హెచ్‌ఎస్‌ఆర్‌పీ)ను బిగించుకోవడం తప్పనిసరి చేశాం. నకిలీ, దొంగతనాల సమయంలో వాహనాల గుర్తింపునకు ఎంతో ఉపయోగ పడుతుంది. మా వద్ద బిగించుకోకుండా బయట స్టైల్‌గా దొరికే వాటిని పెట్టుకుంటే వాహనం అమ్మాలన్నా, ట్రాన్స్‌ఫర్ చేయాలన్నా, హైపోథికేషన్ క్యాన్సిల్ చేయాలన్నా సాధ్యం కాదు. ఒకసారి కొత్తగా మా దగ్గర బిగించుకున్న తర్వాత ఆ ఫొటోలు అప్‌లోడ్ చేస్తారు. తర్వాత నంబర్ ప్లేట్ విరిగిపోయినా, ఇతరత్రా కారణాల వల్ల బయట కూడా బిగించుకోవచ్చు. కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనదారులు మాత్రం ఆర్టీఏ కార్యాలయాల్లోనే హెచ్‌ఎస్‌ఆర్‌పీ బిగించుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవు.

వాహనం అమ్మడం, కొనడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు?

వాహనం అమ్మేటప్పుడు డబ్బులు తీసుకొని అన్నీ పత్రాలు ఇవ్వడమే కాదు.. ఆ వ్యక్తి పేరుపైకి మారే వరకు మనదే బాధ్యత. లేదంటే ఏదేని ప్రమాదంలో వాహనం చిక్కినా ఎవరి పేరుమీద వాహనం ఉంటుందో వారిని బాధ్యులను చేస్తారు. కొత్త వాహనం కొనేటప్పుడు అప్పటికే మన పేరుమీద ఏమైనా వాహనం ఉందా ? అనేది చెక్ చేసుకోవాలి. రెండో వాహనం రిజిస్ట్రేషన్ అవుతుంటే లైఫ్ ట్యాక్స్ అదనంగా 2శాతం చెల్లించాలి. టూ వీలర్‌కు అయితే వందల్లో.. ఫోర్ వీలర్‌కు వేలల్లో ఉంటుంది. ఇది ఆయా షోరూమ్స్‌లో వాహనం అమ్మే ఎగ్జిక్యూటివ్‌కు ముందే తెలుస్తుంది. వారి టార్గెట్ రేస్‌లో మీరు చిక్కుకొని వెంటనే టీఆర్ జనరేట్ చేస్తే అదనపు ట్యాక్స్ చెల్లించాలి.

రిజిస్ట్రేషన్ గడువు ముగిసినా? కాలం చెల్లినా పరిస్థితి ఏంటి?

వ్యక్తిగత వాహనాలు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత 15 సంవత్సరాలు గడిస్తే మరోకసారి ఐదేళ్ల పాటు రెన్యూవల్ చేస్తున్నాం. అందుకోసం గ్రీన్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. మా కార్యాలయానికి తుక్కు కోసం వారానికి 6నుంచి 10వాహనాలు వస్తున్నాయి. మేము చెక్‌చేసి స్క్రాప్‌కింద లెక్కకట్టి ప్రభుత్వ నిబంధనల మేరకు వాహనదారుడికి ఇస్తాం. అదే సమయంలో ఎన్‌వోసీ ఇస్తాం. ఇక అతను లేదా ఆమె పేరు మీద వాహనం చూపించదు. ఇళ్లలో, గోదాముల్లో సంవత్సరాల కొద్ది అట్టి పెట్టుకునే బదులు మా వద్దకు తీసుకొస్తే ఎంతో కొంత ఆదాయంతో పాటు కొత్త వాహనం కొనుగోలు సమయంలో లైఫ్ ట్యాక్స్ సమస్య ఉండదు. వాడుకలో లేని, పనికిరావు, రిజిస్ట్రేషన్ కావు అనే వాహనాలుంటే తమను సంప్రదించొచ్చు.

రిఫండ్ లైఫ్ ట్యాక్స్ పరిస్థితి ఏంటి?

ఒక రాష్ట్రంలో వాహనం కొనుగోలు చేసి వేరే రాష్ట్రంలో ఉండే వారికి అమ్మితే ఆ సమయంలో రిఫండ్ లైఫ్ ట్యాక్స్ క్లైం చేసుకోవచ్చు. ఇది పెద్ద ప్రాసెస్ అనుకుంటారో ఏమో తెలియదు కానీ, ఆయా రాష్ట్రంలో అడ్రస్ ప్రూఫ్‌తో వాహనం కొనుగోలు చేస్తే మంచి దే... కానీ, ఏ రాష్ట్రంలో వాహనం ఉంటే అదే రాష్ట్రంలోని అడ్రస్‌తో వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల పక్క రాష్ట్రంలో 30రోజులకు మించి ఉండరాదు. ఏదైని పరిస్థితిలో అక్కడ ఉండాల్సి వస్తే తప్పని సరిగా సమీప ఆర్టీఏ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలి. లేదంటే వాహనం సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేసే అవకాశం ఉంటుంది. మా కార్యాలయం నుంచి నెలకు ఒకటి, రెండు వాహనాలకు రిఫండ్ లైఫ్ ట్యాక్స్ వాపసు తీసుకుంటున్నారు.

ఆర్టీఏ కార్యాలయానికి వచ్చే వారికి మీ సూచనలేంటి ?

లెర్నింగ్ లైసెన్స్ వాహనాల రిజిస్ట్రేషన్, ఎన్‌వోసీ, హైపోథికేషన్ క్లియరెన్స్, వాహనం బదిలీ కోసం వస్తుంటారు. పాన్, ఆధార్ కార్డు, ఇన్సూరెన్స్ కాపీ, పాత ఆర్‌సీ, స్లాట్ బుకింగ్ కాపీ లేకుండా మా దగ్గరకొస్తున్నారు. మేం చెబితే హడావిడిగా వెళ్లి జిరాక్స్ లేదా ప్రింట్ అవుట్ కోసం సమయం అంతా వృథా చేసుకుంటున్నారు. ఇయర్ ఎండ్ సేల్, పండుగల ఆఫర్లు, డెమోకు ఉంచిన వాహనాలు ఎక్స్ షోరూం కంటే తక్కువ ధరకే కొంటున్నా.. లైఫ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు మాత్రం ఎక్స్ షోరూం ధరకే డీడీ తీసుకోవాలి. టీఆర్ నంబర్ ఎంటర్ చేయగానే సదరు వ్యక్తిపై అప్పటికే ఒక వాహనం ఉన్నట్టు చూపిస్తుంది. అప్పుడు మళ్లీ డిఫరెన్స్ ఎమౌంట్ బ్యాంక్‌లో డీడీ తీసుకొచ్చి మాకు ఇచ్చిన తర్వాతు రిజిస్ట్రేషన్ అవుతుంది.

రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించరా?

- జీడిమెట్ల పారిశ్రామికవాడలో ఇష్టారాజ్యంగా తారు రోడ్ల నిర్మాణం
- రూ. 25కోట్లతో పనులు.. కొరవడిన అధికారుల పర్యవేక్షణ




జీడిమెట్ల పారిశ్రామికవాడలో నాణ్యతలేకుండా ఇష్టానుసారంగా నిర్మిస్తున్న తారు రోడ్లు

జీడిమెట్ల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలో రూ.25 కోట్ల వ్యయంతో చేపట్టిన తారు రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలిస్తున్నా రు. అధికారులు, కాంట్రాక్టర్‌లు మిలాఖత్ అయి నాణ్యతా ప్రమాణాలను పటించడంలేదని పలువురు పారిశ్రామిక వేత్తలు ఆరోపిస్తున్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని వివిధ ఫేజ్‌లలో రోడ్లు పూర్తిగా పాడైపోయి గుంతలమయంగా మారడంతో టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణానికి రూ. 25కోట్ల వ్యయంతో టెండర్‌లను పిలిచారు. టెండర్ దక్కించుకున్న సంస్థ నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రోడ్ల నిర్మాణం చేపట్టిందని గతంలోనే పారిశ్రామికవేత్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. జీడిమెట్ల ఫేజ్-1 ఆజాద్ పరిశ్రమ రోడ్డులో నిర్మించిన రోడ్డు గతుకుల మయంగా వేయడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పనులు నిలిపివేసిన అధికారులు, తిరిగి గత వారం రోజులుగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళ రోడ్డులు తూతూ మంత్రంగా వేస్తూ చేతులు దులుపుకుంటున్నారని పారిశ్రామివేత్తలు ఆరోపిస్తున్నారు. సుభాష్‌నగర్‌కు వెళ్లే రోడ్డు సమీపంలో సోమవారం రాత్రి నిర్మించిన రోడ్డు దారుణంగా ఉందని, ఐలా ఇంజనీరింగ్ అధికారులు, జోనల్ మేనేజర్, ఐలా కమిషనర్ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. వేసిన మూడు నాళ్లకే తిరిగి గుంతలు పడుతున్నాయని కాంట్రాక్టర్‌లు రోడ్డు నిర్మాణంలో ఏమాత్రం నాణత్య పాటించడం లేదని, సరైన మందం వేయడం లేదని పారిశ్రామివేత్తలు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్‌లకు కక్కుర్తి పడి కొందరు అధికారులు నాణ్యత లేకపోయిన చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వెంటనే టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రోడ్ల నాణ్యతను పరిశీలించి, కాంట్రాక్టర్‌పై, సంబంధిత ఇంజనీరింగ్, ఐలా అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేని పక్షంలో ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతామని పారిశ్రామివేత్తలు హెచ్చరించారు.

రోడ్లను పరిశీలించి చర్యలు తీసుకుంటాం

క్వాలిటీ కంట్రోల్ విభాగం ద్వారా జీడిమెట్ల పారిశ్రామికవాడలో నిర్మిస్తున్న రోడ్ల నాణ్యతను పరిశీలిస్తాం. ఎలాంటి అవకతవకలకు పాల్పడినా అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటాం.

- అనురాధ, టీజీఐఐసీ జోనల్ మేనేజర్

జీడిమెట్ల టీజీఐఐసీ కార్యాలయంలో ఇష్టారాజ్యం

- సకాలంలో విధులకు హాజరు కాని అధికారులు, సిబ్బంది
- ఉదయం 11:15 నిమిషాలైనా ఖాళీగానే దర్శనమిచ్చిన కుర్చీలు




జీడిమెట్ల టీజీఐఐసీ కార్యాలయంలో దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు

జీడిమెట్ల, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): జీడిమెట్లలోని టీజీఐఐసీ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పది సంవత్సరాలుగా ఇక్కడే పాతుకుపోయిన కొందరు సిబ్బంది అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా.. సమయపాలన పట్టించకుండా.. కార్యాలయానికి వచ్చే వారి సమస్యలు వినకుండా.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మంగళవారం ఉదయం 11:15నిమిషాలైనా చాలా మంది అధికారులు, సిబ్బంది విధులకు హాజరవకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. కనీసం ఐలా కమిషనర్‌లు, జోనల్ మేనేజర్ స్థాయి అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు కూడా కార్యాలయానికి రాకపోవడంతో వారి కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఈ విషయంపై టీజీఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధాను వివరణ కోరగా ఫీల్డ్‌లో ఉంటారని చెప్పడం విశేషం.

పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న దూలపల్లి పారిశ్రామికవేత్తలు

జీడిమెట్ల, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయల కల్పనకు కృషిచేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. దూలపల్లి పారిశ్రామికవాడకు చెందిన దూలపల్లి ఇండస్ట్రీయల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జీడిమెట్ల - దూలపల్లి పారిశ్రామికవాడ ప్రధాన రోడ్డు నిర్మాణంతో పాటు, అప్రోచ్ రోడ్లను నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. అసోసియేషన్ భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని మంగళవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి సాంబశివరావు, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కోశాధికారి, వెంకటేశ్వరరావు, ఇక్బాల్, శివసుందర్, శశికాంత్, మేఘనాధ్‌రెడ్డి, మూర్తి, శంకర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాంధీకి దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి

- మేడ్చల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు
- కేసీఆర్‌ను తిట్టిన వారెవరూ బాగుపడలేదు: ఎమ్మెల్యే కృష్ణారావు



సమావేశంలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హైదర్‌నగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసి గెలవాలని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు సవాల్ విసిరారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ సీనియర్ నాయకుడు ఎర్రవల్లి సతీష్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా శంబీపూర్ రాజు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు.. సంవత్సరికం జరుపుకుంటున్నారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని వేడుకలు జరుపుకొంటున్నారని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి మంచి రోజులు వస్తాయని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అన్నారు. అనంతరం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రాజకీయ ప్రస్థానం ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ల నుంచి మొదలైందని, కౌన్సిలర్‌గా గెలుపొంది కూకట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందని, దానికి నిదర్శనం అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. కేసీఆర్‌ను తిట్టిన వారు ఎవరు కూడా బాగుపడలేదన్నారు. శేరిలింగంపల్లితో నాయకులు పార్టీ మారినా కార్యకర్తలందరూ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రోజారంగారావు, జూపల్లి సత్యనారాయణ, కె.జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, రాములుగౌడ్, కర్ణాటక రాజు, సమాద్, ఖాజా, జగదీష్, సాయిగౌడ్, మనీష్‌గౌడ్, మహేష్, నాగేశ్వరరావు, మాచర్ల భద్రయ్య, శ్రీను, శంకర్, లక్ష్మణ్, అడ్వకేట్ శ్రీనివాస్, రామస్వామి, పాండు తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై దాడులు

అపరిశుభ్రంగా తిను బండారాలు.. పలు సెంటర్లకు నోటీసులు, జరిమానాలు



నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న వైద్యాధికారి శ్రీకాంత్



మూతలు లేకుండా, గడువు తీరిన ఆహార పదార్థాలు

గచ్చిబౌలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అపరిశుభ్రత.. కల్తీ ఆహారాన్ని ప్రజలకు అందిస్తున్న పలు హోటళ్లపై శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. అపరిశుభ్రంగా ఉన్న వంట గదులు, పాడైన ఆహార పదార్థాలు, మూతలు లేకుండా నిల్వ వుంచిన పదార్థాలను వినియోగదారులకు అందిస్తున్నట్లు గుర్తించారు. కొండాపూర్, లింగంపల్లి, నల్లగండ్ల హుడాకాలనీ, బావర్చి హోటల్, చిట్టిగారైతో పాటు పలు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, గుల్‌మొహర్‌పార్కు, మసీద్‌బండలోని ఫుడ్ సెంటర్‌లను తనిఖీ చేశారు.

కల్తీ పదార్థాలు ఎక్కువ శాతం విక్రమిస్తున్నట్లు గుర్తించారు. అపరిశుభ్రంగా ఉన్న హోటళ్లకు నోటీసులు జారీ చేసి జరిమానా విధించినట్లు అసిస్టెంట్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. కొన్ని హోటళ్లలో ఎలాంటి లేబుల్స్ లేకుండా స్వీట్లు, ఐస్‌క్రీమ్‌లు విక్రయిస్తున్నారని వైద్యాధికారి తెలిపారు. నాలుగు హోటళ్లు, పది పాస్ట్‌ఫుడ్ సెంటర్లకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కొన్ని హోటళ్ల యజమానులు ట్రేడ్‌లైసెన్స్, ఫుడ్‌సేఫ్టీ అధికారుల అనుమతి లేకుండా ఏళ్ల నుంచి వ్యాపారాలు చేస్తున్నట్లు గుర్తించి వారికి సైతం నోటీసులు జారీ చేశారు. తనిఖీల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): కొంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో 11 కేవీ జయభేరి ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు పనుల కారణంగా బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటలకు శ్రీనివాసకాలనీ, జయభేరి, శివాలయరోడ్డు, జయభేరి బ్యాంకు కాలనీల్లో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న కులగణన సర్వే



ఎన్యూమరేటర్ ద్వారా సర్వే వివరాలు తెలుసుకుంటున్న ప్రత్యేక అధికారి మయాంక్ మిట్టల్

కుత్బుల్లాపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ పరిధిలో నిర్వహిస్తున్న కులగణన సర్వేను ప్రత్యేక అధికారి మయాంక్ మిట్టల్ మంగళవారం పరిశీలించారు. చింతల్ భగత్‌సింగ్ నగర్‌లో జరుగుతున్న సర్వే తీరును ఎన్యూమరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల స్పందన ఎలా ఉంది. సర్వేకి స్పందిస్తున్నారా.. లేదా.. తదితర వివరాలు తెలుసుకున్నారు. మొదట చింతల్ డివిజన్ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో భద్రపరిచిన సర్వే పత్రాలను స్పెషల్ ఆఫీసర్ పరిశీలించి, సర్కిల్ డీసీ మల్లారెడ్డికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ పి.మల్లారెడ్డి, డీపీఏ హరిప్రియ, నోడల్ అధికారులు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

దివ్యాంగుల పాఠశాలలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- హైదరాబాద్ జిల్లా వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమాధికారి రాజేందర్

హైదరాబాద్ సిటీ, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి నిర్వహించే ఆశ్రమాలు, పాఠశాలలు, వివిధ సంస్థలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమాధికారి రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఆశ్రమాలు, సంస్థలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దివ్యాంగుల సంక్షేమ చట్టం-2016 ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం నవంబర్ 25లోపు జిల్లాలోని దివ్యాంగుల, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నవంబర్ 25లోపు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోని సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్: 9640452773, టోల్ ఫ్రీ నంబర్ 155326లో సంప్రదించాలన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

7, 8తేదీల్లో సీపీఎం మేడ్చల్ జిల్లా మహాసభలు

నిజాంపేట్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): సీపీఎం మేడ్చల్ జిల్లా 3వ మహాసభలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రగతినగర్‌లో డిసెంబర్ 7, 8వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి వెంకటరామయ్య, మేడ్చల్ జిల్లా, సీపీఎం కార్యదర్శి సత్యం తెలిపారు. మంగళవారం మేడ్చల్ జిల్లా సీపీఎం మహాసభలకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి మహాసభల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



జీడిమెట్ల ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

- గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి
- సీఐటీయూ

జీడిమెట్ల, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం జీడిమెట్ల ఆర్టీసీ డిపో ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్, దేవదానం మాట్లాడుతూ 2019 డిసెంబర్ నుంచి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులపై డిపో మేనేజర్ల నియంతృత్వ వైఖరి మార్చుకోవాలని అన్నారు. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఉక్కుపాదం మోపిందని వారు ఆరోపించారు. ఆర్టీసీలో నేడు కొందరు అధికారుల తీరు దారుణంగా ఉందని, సిబ్బందిపై సాగిస్తున్న అరాచకాలను ఆపకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల స్వాతి, శ్రీను, మల్లారెడ్డి, బాషా, ఆంజనేయులు, యాదవరెడ్డి, తిమ్మప్ప, వీరేష్, దుర్గానాయక్, నర్సింహులు పాల్గొన్నారు.

విలేకరులపై దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : బాలరాజు

దుండిగల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): విలేకరులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. త్రిపుర నిర్మాణ సంస్థ దుండిగల్ మున్సిపాలిటీలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై ఓ పత్రికలో వచ్చిన వరుస కథనాలపై స్పందించిన దుండిగల్ తహసీల్దార్ మతిన్ తన సిబ్బందితో కలిసి సదరు అక్రమ నిర్మాణాన్ని మంగళవారం పరిశీలించారు. తహసీల్దార్‌తో పాటు కొందరు విలేకరులు కూడా వెళ్లారు. ఈ సందర్భంగా అక్రమ నిర్మాణంపై కథనం రాసిన విలేకరిపై త్రిపుర యాజమాన్యం ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారి సిబ్బందితో విలేకరులపై దాడి చేయించింది. అక్కడే ఉన్న తహసీల్దార్ కల్పించుకొని విలేకరులపై దాడిని అడ్డుకున్నారు. ఈ విషయమై యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలరాజు పలువురు విలేకరులతో కలిసి దుండిగల్ సీఐ సతీష్‌కు ఫిర్యాదు చేశారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి



జీడిమెట్ల, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని మెట్లపైన మంగళవారం మధ్యాహ్నం 1గంట సమయంలో గుర్తుతెలియని వృద్ధుని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే ఫోన్ నం.8712568311ను సంప్రదించాలని జగద్గిరిగుట్ట పోలీసులు పేర్కొన్నారు.